తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

1 జనవరి 2025

సంపుటి : 02

సంచిక : 196

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna
















తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
బుధవారం
1 జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 196
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

### రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

- భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం పై చర్చకు అవకాశం
- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా:రేవంత్‌రెడ్డి
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ






హైదరాబాద్,తరంగాలు
తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే -మిగతా 3 లో



## దల్లేవాల్‌కు వైద్య సాయం

### మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం
### జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,తరంగాలు
రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని -మిగతా 3 లో



## ఇక చరిత్రలోకి జారుకున్న 2024

- కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
- నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
- తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

న్యూఢిల్లీ,
ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే -మిగతా 3 లో

## ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం



- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,తరంగాలు
తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత -మిగతా 3 లో



## ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ

### తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

హైదరాబాద్,
ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. -మిగతా 3 లో



## సీఎంతో చర్చల్లో రహస్యమేమి లేదు

- అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ
- కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

హైదరాబాద్,తరంగాలు
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం -మిగతా 3 లో




## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

### -పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్

హైదరాబాద్,
కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు -మిగతా 3 లో

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

- ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి
- పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం.
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



గుంటూరు,తరంగాలు
ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో -మిగతా 3 లో

# భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

**ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా**



హైదరాబాద్,తరంగాలు

హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

# కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

**డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు**



హైదరాబాద్,తరంగాలు

పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



న్యూఢిల్లీ, తరంగాలు

మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు. మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్జు కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.







# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రాయాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

(మొదటి తరువాయి)

కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

(మొదటి తరువాయి)

విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్-ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్-ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్-ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

(మొదటి తరువాయి)

చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు.

## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా



(మొదటి తరువాయి)

ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నెం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం

(మొదటి తరువాయి)

డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ

(మొదటి తరువాయి)

కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## సీఎంతో చర్చల్లో రహస్యమేమి లేదు

(మొదటి తరువాయి)



అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం' అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు

# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలిసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# ట్రంప్ సుంకాల బెదిరింపులు-పర్యవసానాలు



అధిక సుంకాలను విధిస్తానంటూ ట్రంప్ తక్కిన దేశాలను బెదిరిస్తున్నాడు. మొదట బ్రిక్స్ దేశాలను బెదిరించాడు. ఆ దేశాలు గనుక డాలర్ మాధ్యమంలో వ్యాపారం చేయడం మానుకుంటే వాటి సరుకులపై అమెరికాలో 100 శాతం దిగుమతి సుంకం విధిస్తానని ప్రకటించాడు. ఆ తర్వాత వంతు యూరోపియన్ యూనియన్ (ఇ.యు) దేశాలది. 2023లో ఆ దేశాలు అమెరికాకు చేస్తున్న ఎగుమతులు అమెరికా నుండి చేసుకుంటున్న దిగుమతుల కన్నా 208.7 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. అంటే వాటితో అమెరికా వాణిజ్యం లోటులో ఉంది. అందుచేత ఆ దేశాలు గనుక అమెరికా నుండి ముడిచమురు, సహజ వాయువు కొనుగోళ్ళను పెంచకపోతే ఆ దేశాల నుండి అమెరికాకు వచ్చే దిగుమతుల మీద సుంకాలను పెంచుతానని హెచ్చరించాడు. ఇవిగాక ప్రపంచంలో ఏ దేశం నుండి అయినా అమెరికాకు దిగుమతయ్యే సరుకులన్నింటి మీదా 10 శాతం సుంకం పెంచుతానని, ప్రత్యేకించి చైనా నుండి వచ్చే దిగుమతుల మీద 60 శాతం పెంచుతానని ప్రకటించాడు. 2023లో చైనా నుండి అమెరికాకు దిగుమతయ్యే సరుకులు ఎగుమతులకన్నా 279.4 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. 2018లోనైతే అవి 418 బిలియన్ డాలర్లు అధికంగా ఉన్నాయి. అప్పటి నుంచి కొంత తగ్గినా, ఇంకా చైనాతో అమెరికా వాణిజ్య లోటు గణనీయంగానే ఉంది. ఇలా విధించే అధిక సుంకాల ఫలితంగా ఆర్థిక రంగంలో ముఖ్యమైన పరిణామాలు జరుగుతాయి. ఇప్పటికీ ఇ.యు దేశాలు ఇంకా రష్యన్ ముడిచమురు, సహజ వాయువు దిగుమతుల మీద కొంతవరకూ ఆధారపడుతూనే వున్నాయి. అది కూడా లేకుండా మొత్తం అమెరికా నుండే కొనుగోలు చేస్తే అప్పుడు దానివలన ఇ.యు దేశాల్లో చమురు ధరలు ఏమీ పెరగకపోవచ్చు. కాని అమెరికాలో పెట్రోలు, సహజ వాయువు ధరలు కనీసం 30 శాతం పెరుగుతాయి. ఇయు దేశాలు అదనంగా కొనుగోళ్ళు పెంచిన ఫలితంగా అమెరికన్ చమురు డిమాండ్ పెరుగుతుంది. ముడి చమురు అంతర్జాతీయ ధరలు ఒకే విధంగా ఉంటాయి గనుక ఇ.యు లో దాని ప్రభావం ఉండదు. కాని అమెరికా వద్ద చమురు నిల్వలు తగ్గిపోయి, ఆ దేశంలో పెరిగే డిమాండ్‌ను తట్టుకోవడానికి అక్కడ ధరలు పెరుగుతాయి. ఇలా పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి అమెరికా తన చమురు ఉత్పత్తిని అందుకు తగినట్టు పెంచుతుందని ట్రంప్ ప్రకటించాడు. కాని అమెరికాలో చమురు ఉత్పత్తి వ్యాపారం అంతా ప్రైవేటు రంగంలోనే ఉంది. చమురు ఉత్పత్తిని పెంచాలంటే ప్రైవేటు కార్పొరేట్లు అందుకు అదనంగా పెట్టుబడులు పెట్టాలి. అది అంత తేలికేమీ కాదు. ముడిచమురు, సహజ వాయువులను వెలికి తీయడం అనేది పర్యావరణ సమస్యను పెంచుతుంది. పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడానికి అమెరికా ఆమోదించిన పరిమితులను ఉల్లంఘించడం అంత సులభసాధ్యం ఏమీ కాబోదు. దానిని దృష్టిలో ఉంచుకునే ప్రైవేటు పెట్టుబడిదారులు అదనపు పెట్టుబడులను పెట్టడానికి అంత ఉత్సాహాన్ని చూపకపోవచ్చు. అదే విధంగా బ్రిక్స్ దేశాల మీద 100 శాతం సుంకాన్ని అదనంగా విధించడం వలన ఆ దేశాలు దానికి ప్రతీకారంగా తీసుకునే చర్యలు అమెరికన్ ఎగుమతులను దెబ్బ తీసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి ఇవన్నీ ఇంకా ఆచరణ రూపం దాల్చలేదు. కాని అన్ని దిగుమతులపైనా 10 శాతం సుంకం పెంపు అనే ప్రతిపాదన, చైనా దిగుమతుల మీద 60 శాతం సుంకం పెంపు ప్రతిపాదన కార్యరూపం ధరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చర్యల పర్యవసానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద ఏ విధంగా ఉండబోతున్నాయో ఇప్పుడు చూద్దాం. కాస్సేపు ఈ రెండు చర్యలకూ తక్కిన దేశాల నుండి ప్రతీకార చర్యలు ఉండవనే అనుకుందాం. బైట దేశాల దిగుమతుల మీద సుంకాలు పెరిగితే వాటి ధరలు అమెరికాలో పెరుగుతాయి. అప్పుడు వాటికి బదులు అమెరికన్ ఉత్పత్తులనే కొనుగోలు చేయడానికి అక్కడి ప్రజలు మొగ్గు చూపుతారు. దానివలన అమెరికన్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. ఆ డిమాండ్‌ను అందుకోడానికి వీలుగా అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తిని పెంచవలసి వుంటుంది. దాని పర్యవసానంగా అమెరికాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన వాటి ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా అమెరికన్ ప్రజల కొనుగోలుశక్తి దెబ్బ తింటుంది. అది ఉపాధి అవకాశాలు తగ్గిపోవడానికి దారి తీస్తుంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ట్రంప్ ప్రభుత్వం గనుక 'పొదుపు' చర్యలు చేపట్టడం కూడా జరిగితే (అంటే ప్రజా సంక్షేమం మీద ఖర్చు తగ్గిస్తే) ప్రజల కొనుగోలు శక్తి ఇంకా బాగా తగ్గుతుంది. దాని వలన ఉపాధి ఇంకా ఎక్కువగా దెబ్బ తింటుంది. అయితే, రెండోవైపు దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన దేశీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగి దాని వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి గనుక నికరంగా అమెరికాలో అటు ఉత్పత్తి, ఇటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అనుకుందాం. అయితే తక్కిన ప్రపంచంలో పరిణామాలు వేరేగా ఉంటాయి. అమెరికా విధించిన సుంకాల పెంపు వలన ఆ దేశాల నుండి అమెరికాకు జరిగే ఎగుమతులు తగ్గుతాయి. ఆ మేరకు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలు చేపట్టడం సాధ్యపడదు కనుక ఆ దేశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. నయా ఉదారవాద చట్రంలో చైనా మినహా తక్కిన దేశాలన్నీ ఉన్నాయి కనుక ఆ దేశాల ప్రభుత్వాలు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచడానికి కావలసిన చర్యలను చేపట్టడం సాధ్యపడదు. అలా డిమాండ్‌ను పెంచాలంటే ప్రభుత్వం చేసే వ్యయాన్ని పెంచాలి. అందుకు తమ దేశ ద్రవ్యలోటునైనా పెంచాలి. లేదా పెట్టుబడిదారుల మీద అదనపు పన్నులనైనా వేయాలి. కాని ఈ రెండు రకాల చర్యలనూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అంగీకరించదు. అయినా దానిని లెక్క చేయకుండా ఏ దేశమైనా వ్యయాన్ని పెంచడానికి చర్యలు చేపడితే ఆ దేశం నుండి ద్రవ్య పెట్టుబడి క్షణాల్లో బైటకు తరలిపోతుంది. దాని ఫలితంగా ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ అస్థిరతకు లోనౌతుంది.

# వేగంగా మారుతున్న వైరస్‌లు




జీవాలకు, నిర్జీవాలకు సంధానకర్తలుగా వున్న వైరస్‌లు ఇంకా అత్యంత శక్తివంతమైనవిగా ఎలా మనగలుగుతున్నాయి? పంట మొక్కలను తెగుళ్ల రూపంలో, మనుషులను రోగాల రూపంలో ఈ వైరస్‌లు దాడి చేస్తూ ఎలా బెదిరించగలుగు తున్నాయి? కరోనా, క్యాన్సర్ కారకాల్లాంటివి మానవులకూ, మిర్చి పైరునాశించే బొబ్బర వైరస్ తెగుళ్లు, అపరాల పంటలను ఆశించే ఆకు ముడత, ఆకు మచ్చ (పండాకు) తెగుళ్ల లాంటివి మొక్కలకూ అంతు చిక్కని బెడదగా ఎలా పరిణమించగలిగాయి? మందుల కంపెనీలు, "సర్వ జ్ఞాన" సైంటిస్టులు వాటి అదుపునకు ఘాటు రసాయనాలు కనిపెట్టీ కనిపెట్టక ముందే ఈ వైరస్‌లు ఇన్ని భిన్న రూపాలను ఎలా సంతరించుకోగలుగుతున్నాయి?

కరోనా వచ్చిన సంవత్సరానంతర కాలంలో రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికుల వంటి శ్రమజీవులు తప్ప మిగిలిన ప్రజలందరూ మాస్క్‌లు, శానిటైజర్లు వాడారు. అవి వైరస్‌ను అరికడతాయని ప్రచారం జరిగింది. అదే విధంగా పంట వైరస్ తెగుళ్ల అదుపు కోసం కూడా కొత్త కొత్త కృత్రిమ రసాయనాలను వాడి పంటలను రక్షించుకోండి అంటూ నిపుణులు సూచిస్తూనే ఉన్నారు. రైతులు కోట్లు కుమ్మరించి వాటిని వాడుతూనే ఉన్నారు. అయినా జరిగే నష్టం పెరగడమే తప్ప తరగడం లేదు.

**కావాల్సింది రోగనిరోధకత**

కరోనా వైరస్ వ్యాధి నిరోధక శక్తి కలిగిన వారికి, తెగుళ్ల వైరస్‌లు వాటిని తట్టుకోగలిగిన పంట రకాలకు రావడం లేదని తెలుస్తూనే వుంది. అలానే మంచి పోషకాలున్న ఆహారం పొందగలిగిన మనుషులకూ, సమగ్ర పోషణ రక్షణలో పెరుగుతున్న పంటలకూ ఈ వైరస్‌ల దాడి తక్కువని కూడా తేలింది. అయినా ప్రభుత్వం, దాని నీడలో బతికే మందుల కంపెనీలు మాత్రం ప్రజల్ని గందరగోళంలోకి నెడుతూనే వున్నాయి. మధ్యలో ఆనందయ్యలు, రాందేవ్ బాబాలు రంగంలోకి దిగి మరింత గజిబిజి సృష్టిస్తూనే వున్నారు. నిజానికి టీకా (వ్యాక్సిన్) మూల లక్షణం వ్యాధి నిరోధక శక్తిని పెంచడం. అంటే వైరస్‌ను ఎదుర్కోగలిగిన శక్తిని జీవుల్లో కలిగించడం. అయితే అమెరికా వంటి ధనిక దేశాలూ, మన లాంటి వర్ధమాన దేశాలు కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న ఏ లక్ష్యాన్ని పట్టించుకోవడం లేదు. లాభాల పోటీల్లో కంపెనీలు ప్రాథమిక ఆరోగ్య నియమాల్ని గాలికి వదిలేశాయి. అలానే వైరస్ తెగుళ్ళను రసాయనాలు అరికట్టలేవని తెలిసి కూడా పదేపదే అదే దిశలో ప్రచారం నడుస్తున్నది. దీనికి ముఖ్య కారణం సామాన్యులకు, రైతులకు కార్యకారక సంబంధాల పరంగా వైరస్ జబ్బుల అదుపు గురించి తెలియకపోవడమే.

**బలహీన జీవులూ బతకగలవు**

జీవ పరిణామం నేపథ్యంలో వివిధ జీవులు (తమకు అవసరమైన ప్రత్యేక లక్షణాలను సంతరించుకున్న ప్రాణులుగా) ఉద్భవించి భిన్న స్థితి లక్షణాల్ని సంతరించుకున్న జీవులుగా మారినా మొదటి మూల దశ జీవులు యథాతథంగానే కొనసాగ గలవు. దానికి ముఖ్య కారణం ప్రతి జీవికి దిగ్విజయంగా జీవనం కొనసాగించగలిగిన ప్రత్యేక జీవ ప్రక్రియల నిలయం /కాలం పద్ధతి ఒకటి ఏర్పాటై వుండడం. ఈ ప్రత్యేక నిలయం/ ఆవాసం యొక్క పరమార్థం మనకు ఒక జీవి మరో జీవితో పోటీ పడే ప్రక్రియలో అర్థమవుతుంది. ఒకే తిండి, ఒకే కాలం, ఒకే జీవన విధానంగల జీవులు సమాంతరంగా మనలేవు. కొన్ని తొలగిపోతాయి. అనగా జీవుల మనుగడకు మూలమైన ఆహారం, ఆవాసం, పునరుత్పత్తి ప్రక్రియలకు స్థానిక కొరత ఏర్పడుతుంది. ఈ స్థితిలో కొన్ని జీవులు పోటీకి నిలవలేనివి అనివార్యంగా అంతరించిపోతాయి. పరిణామ క్రమంలో అనేక జీవులు అంతరించడాన్ని వివిధ దశల్లో మనం గమనించాం. అయితే జీవులు పోటీకి తట్టుకునే క్రమంలో తమ ఆహార, ఆవాస, పునరుత్పత్తి ప్రక్రియల్ని మార్చుకోగలవు. దీన్ని పురుగుల్లో కూడా మనం చూడవచ్చు.

# ఫిబ్రవరి 3న లక్ష డప్పులు-వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను వివిధ విజయవంతం చేయాలి

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 31(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ"సామాజిక ఉద్యమ నేత ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు - వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మాదిగ కవులు కళానాయకుల సమావేశం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమ చైర్మన్ ప్రజా యుద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న మాదిగ హాజరు కావడం జరిగింది. ఫిబ్రవరి 3న ఛలో హైదరాబాద్ లక్ష డప్పులు - వేల గొంతులు జయప్రదం కోసం పల్లె పల్లేనా కవులు కళాకారులు ప్రజలను సమయాత్తం చేయాలనీ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల నుండి వివిధ ప్రజా కళానాయకులు డప్పు కళానాయకులు ఎంఎస్పి, ఎమ్మార్పీయస్, ఎంఈఎఫ్, యంయస్ఎఫ్ సంఘాల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ,మాజీ మున్సిపల్ చైర్మన్




బర్రె జహంగీర్ మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్షులు ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్ కళానాయకుల అధ్యక్షులు యాతకుల రాజన్న మాదిగ, బకారం శ్రీనివాస్ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, చింత వినయ్ మాదిగ, దుబ్బ రామకృష్ణ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ,సీనియర్ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎర్ర వీర స్వామి మాదిగ, ఆదేపు నాగార్జున మాదిగ,మేడి శంకర్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఏపూరి రాజు మాదిగ, సందెల శ్రీనివాస్ మాదిగ,కోమిరే స్వామి మాదిగ, కొల్లూరు హరీష్ మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ, కొమ్మనా బాల్ నర్సింహ్మా మాదిగ, బోయ లింగ స్వామి మాదిగ, ఉమ్మడి నల్లగొండ లక్షడప్పుల వేల గొంతుల ఇంచార్జ్ కాటేపాక శంకర్ మాదిగ,మీసాల గణేష్ మాదిగ, కోట వీర స్వామి మాదిగ, నల్గొండ పరమేష్ సింగర్ మల్లికా, రాణి గోసంగి పరమేష్, బర్రె సుదర్శన్, బండారు శివశంకర్ మాదిగ, గట్టు రాములు మాదిగ, ముత్యాలు, సుంచు ప్రేమ్ మాదిగ,ఆకారపు లక్ష్మీ నారాయణ, గట్టు మల్లన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూరం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

**-పాల్గొన్న దాసరి తిరుమలేష్**




**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 31(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎస్సి లేదా ఎస్టీ కాలనీలల్లో ఏర్పాటు చేసే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఇట్టి సమావేశానికి మండలంలోని అన్ని శాఖల ప్రధాన అధికారులు పాల్గొంటారని వారి ద్వారా తమ హక్కులను తెలుసుకోవాలని మీ సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. కానీ మండల అధికారులే ఇట్టి కార్యక్రమానికి రాకుండా వివక్ష చూపిస్తూ పౌరహక్కుల దినోత్సవ సమావేశానికి ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పక్కీరయ్య,ఏఆర్ఐ వెంకటేశ్వర్లు, పంచాయితీ సెంక్రెటరీ ఛిప్పలపెల్లి జనరంజన్, విఆర్ఏ శ్రీశైలం, గ్రాస్తులు మచ్చగిరి, రాజశేఖర్, కోల మల్లయ్య, బట్టు యాదయ్య, బట్టు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# 25పైసల నాణాలతో 2025వ సంవత్సర అద్భుత చిత్రం

**-చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు**
**-1000కి పైగా 1998 నాటి అరుదైన నాణాలు**




గత 26 సంవత్సరాల క్రితం వాడిన నాణాలతో ఆంగ్ల సంవత్సరాలకి స్వాగతం పలుకుతూ 2025 సంవత్సరం చిత్రాన్ని వినూతన ఆలోచనకు శ్రీకారం చుట్టి 1998 సంవత్సరం అలనాటి 1000కి పైగా నాణాలు 25పైసలు (చారాణాలు) ఉపయోగించి 2025 సంవత్సరాన్ని అత్య అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ... ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. భగవన్నామాన్ని స్మరించడం మరవొద్దన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో 2024 ప్రత్యేక అధ్యాయం

- **-విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం**
- **-2025లో మరింత పురోగతి సాధిస్తాం**
- **-సమపాళ్లలో పరుగులు పెడుతున్న అభివృద్ధి- సంక్షేమం**
- **-కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కింది వరకు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం**
- **-సుప్రీంకోర్టు తీర్పుననుసరించి యస్సి వర్గీకరణ**
- **-కులగణన చారిత్రాత్మక ఘట్టం**
- **-తక్కువ ఖర్చుతో సేద్యంలోకి ఎక్కువ ఆయకట్టు**
- **-అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు**
- **-తెల్లరేషన్ కార్డు దారులందరికి సన్న బియ్యం పంపిణీ**
- **-119 నియోజకవర్గాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకున్న పాఠశాలలు**
- **-రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
- **-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేటజిల్లా బ్యూరో, డిసెంబర్31 (తరంగాలు)** తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో 2024 సంవత్సరం ప్రత్యేకత చాటుకుందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఇదే సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు ఈ మేరకు మంగళవారం రోజున ఆయన తనను విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు



నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఇదే పారదర్శకతతో 2025 సంవత్సరంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమం కలగలిపి సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు అందుకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పదిలక్షల రూపాయల ఆరోగ్యశ్రీ లతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక అధ్యయాలుగా చరిత్ర లో నిలిచిపోయాయన్నారు. అంతే గాకుండా అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం ,ముందెన్నడూ లేని రీతిలో సన్నాలకు 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఆయన అభివర్ణించారు అంతే గాకుండా రెండులక్షల రైతురుణమాఫీ ఈ ప్రభుత్వంలో సువర్ణాధ్యాయనన్నారు. ఖరీఫ్ సీజన్ లో దిగుబడి అయిన ధాన్యం యావత్ భారతదేశంలోనే రికార్డ్ సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల తీసుకున్న విధానాలకు అద్దం పడుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కింది స్థాయి కార్యకర్త వరకు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి యస్సి వర్గీకరణ ఉంటుందన్నారు కులగణన చారిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. తద్వారా వెనుకబడిన తరగతుల వారందరికీ మేలు జరుగుతుందన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయాకట్టను సేద్యంలోకి తెచ్చే విదంగా నీటిపారుదల శాఖా ప్రణాళికలు రూపొందించుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు అన్నింటికీ మించి 5000 కోట్లతో 119 నియోజకవర్గ కేంద్రాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చెయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని ఆయన కొనియాడారు.

# సమసమాజ స్థాపనకు పోరాడాలి ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఏం రాజు



**మఠంపల్లి, డిసెంబర్ 31తరంగాలు** సమసమాజ స్థాపన కోసం విద్యార్థులంతా పోరాటం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఎం రాజు అన్నారు. బుధవారం మఠంపల్లి మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏం రాజు మాట్లాడుతూ1970 కేరళ లో త్రివేండ్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల సమస్యల లక్ష్యంగా ఎన్నో విజయాలను సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు నాటి నుంచి నేటి వరకు నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తామని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించే విషయంలో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థుల సంస్థలను దెబ్బతీస్తూ ప్రైవేటు విద్యారంగ సంస్థలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్, ప్రశాంత్, జీవన్, వినోద్, రాము,అమృత, అంకిత, సౌదీ మియా, సుస్మిత

# కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుదాం

**-సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి**

**సూర్యాపేటజిల్లా బ్యూరో, డిసెంబర్31 (తరంగాలు)** ఉద్యమ కెరటం కామ్రేడ్ యానాల వీరారెడ్డి 38 వ వర్ధంతి సందర్భంగా వర్ధమానుకోట X రోడ్డు స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి సంపేట కాశయ్య చేశారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ , పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడతూలి కామ్రేడ్ యానాల వీరారెడ్డి వర్ధమానుకోట గ్రామంలో యానాల చంద్రమ్మ - జోగి రెడ్డి ల, మధ్య తరగతి కుటుంబంలో జన్మించి చిన్న తనం నుండే విప్లవ రాజకీయలకు ఆకర్షితుడై పిడిఎస్యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ పార్టీ నిర్ణయం కొరకు నల్లగొండ ప్రాంతంలో చదువుకుంటూ పిడిఎస్యు లో పనిచేస్తూ పిడిఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడాడని కొనియాడారు. దేవరకొండ, నల్లగొండ ప్రాంతాలలో విద్యార్థుల



సమస్యలతో పాటు కూలి రేట్ల కోసం, పాలేరుల జీతాల పెంపు కోసం, సారా కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా పోరాడాడు. అనతికాలంలోనే ఆ ప్రాంత ప్రజల అభిమానం పొందాడని గుర్తు చేశారు. పేద కుటుంబాలకు, కార్మికులకు ఇండ్లు పంపిణి చేశాడు, దేవరకొండ, నల్గొండ ప్రాంతం కాకుండా మహబూబనగర్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు గ్రామాలలో ఉద్యమన్ని విస్తరించాడు అని అన్నారు. దేవరకొండ లో 1990 డిసెంబర్ 25 న వేలాది మందితో సభ నిర్వహించి, దాని కొనసాగింపుగా 1991 జనవరి 3 న నల్గొండ జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభకు జనాన్ని సమీకరించే పనిలో బైక్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. పీడిత ప్రజల విముక్తి కోసం, తన తుది శ్వాస వరకు పోరాడి అమరుడు అయిన వీరారెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ డివిజన్ అధ్యక్షుడు తడకమళ్ల సంజీవ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జాజుల సామెలు, భయం లింగయ్య, కడారి సైదులు, జానీ, వీరష్, పడిశాల సంజీవ,కొండం నాగరాజు, వంగూరి వెంకన్న, సోమయ్య, బొమ్మగాని జానీ, బుర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 31(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో మంగళవారం రోజున ఉదయం 4 గంటలకు పందుల మల్లయ్య అనారోగ్య కారణంగ మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నరసయ్య, కుసుమను సత్యనారాయణ, ఆలంశెట్టి పరశురాములు, వార్డ్ మెంబర్స్ గజ్జెల్లి పరుశురాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుబ్బురు కనకయ్య, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి నరసయ్య, గజ్జెల్లి జానీ, బత్తిని మహేష్, జంపాల మచ్చగిరి కొత్తపెల్లి సత్తయ్య, ఆలంశెట్టి యాదగిరి, అల్లం శెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, డిసెంబర్31,తరంగాలు** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పీటలపై పాల్గొన్న దంపతులు సిహెచ్ నిర్మల, చంద్రా హరీష్, బోనాల గణేష్ కళ్యాణి దంపతులు పాల్గొన్నారు. ఇట్టి కల్యాణంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు,విజయ్ కుమార్ వారలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా రత్న నేషనల్ అవార్డు 2024 ను డాక్టర్ మూసా ఆలీ ఖాన్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31 (తరంగాలు)** మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కడపగండ్ల చక్రవర్తి అడ్వకేట్ నిర్వహించినహానరరీ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా రత్న నేషనల్ అవార్డు 2024నుడాక్టర్ మూసా ఆలీ ఖాన్ సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖుల తో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవలందించిన వారికి డాక్టర్ చక్రవర్తి మరియు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ చేతులమీదుగా అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ, మాజీ కేంద్ర మంత్రి వర్యులు వేణు గోపాల చారి, డాక్టర్ కటకం భాస్కర్ గుప్త తదితర ప్రముఖులు పాల్గొన్నారు.డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా రత్న నేషనల్ అవార్డు.2024.పురస్కారం అందుకోవడం చాలా సంతోషం గా గర్వంగా ఉందన్నారు.ఈ పురస్కారం తో పాటు మరింత బాధ్యతగా నూతన సంవత్సరం లో ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని తనవంతు సేవలు అందిస్తానని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ కళాకారులకు సినీ రంగ ప్రముఖులకు నా తోటి మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్డీస్ సంక్షేమ నూతన క్యాలెండర్ 2025 డైరీ ని ఆవిష్కరించిన పాయం

**-ఎమ్మెల్యే పాయం కి పూల గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికిన రెడ్డి సంఘం నాయకులు**







**పినపాక ఆర్ సి /తరంగాలు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అశోక్ రెడ్డి షోరూమ్ లో నిర్వహించిన రెడ్డీస్ సంక్షేమ సమైక్య నూతన క్యాలెండర్ 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం ఎమ్మెల్యే పాయం ని రెడ్డి సంఘం నాయకులు గజమాలవేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పాయం మాట్లాడుతూ ఈ రోజున రెడ్డీస్ సంక్షేమ సమైక్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన రెడ్డి సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు పెద్దపీట వేసిందని అన్ని కులాల మద్దతుతో మీ అందరి ఆశీస్సులతో ఈ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నియోజకవర్గంలో పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు రెడ్డి భవనం కొరకు నా పూర్తి సాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. 2024 సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ నూతన సంవత్సరంలో పినపాక నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వారి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని మరొకసారి ప్రజలందరికీ అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , రెడ్డి సంఘం అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , సెక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి , ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి (బి ఎస్ ఎన్ ఎల్ ) జాయింట్ సెక్రెటరీ శ్యామల అశోక్ రెడ్డి , మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కొరపాటి సౌజన్య , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అయితన బోయిన సతీష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సుధాబ్యాంకు కు ఐ ఎస్ వో సర్టిఫికెట్ ప్రధానం

**-అత్యుత్తమ ప్రమాణాల పనితీరుకు సుధాబ్యాంకుకు ఐ ఎస్ వో సర్టిఫికెషన్**

**-ఐ ఎస్ వో ప్రమాణాల పనితీరుకు సుధాబ్యాంకు కు అంతర్జాతీయ సర్టిఫికేషన్ ప్రధానం**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, డిసెంబర్31 (తరంగాలు)** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుశాఖలు కలిగి ఉండి, ఇరవైఐదవ సంవత్సరములో అడుగుపెట్టిన సుధాబ్యాంకు ఐ ఎస్ వో సర్టిఫికెట్ సాధించింది. మంగళవారం బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో హైమ్ ( హెచ్ వై ఎం) అంతర్జాతీయ సర్టిఫికెషన్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య వారి కంపెనీ తరపున ఈ సర్టిఫికెట్ ను చైర్మన్ మిలా మహదేవ్,మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ కు అందచేశారు. ఈసందర్భముగా హైమ్ (హెచ్వైఎం) కంపెనీ శివయ్య మాట్లాడుతూ బ్యాంకు యం.డి. సిబ్బంది, పాలకవర్గము పనితీరు రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అన్నిపాలసీలను, సర్క్యులర్స్ను పాటిస్తున్న సుధాబ్యాంకు ను నిశితంగా పరిశిలించి ఈసర్టిఫికెట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసర్టిఫికెట్ అత్యుత్తమ సాంకేతికత, సృజనాత్మకత, నవ్యత కలిగి ఉన్న శాస్త్రపరిశోదన, ఫార్మ, హస్పిటల్స్ సేవారంగాల వారికి ఇస్తామని తెలియచేశారు.ఈ సందర్భముగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు, నూతన సంవత్సర వేడుకలతో పాటుగా ఐ ఎస్ వో సర్టిఫికెట్ ఈ రోజే రావడం అందరికీ ఆనందంగానూ, గర్వంగానూ ఉందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ బ్యాంకు ఎన్నో సేవలు అందిస్తూ క్రమశిక్షణతో నిర్విరామంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మార్పు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎన్నో కోపరేటివ్ బ్యాంకులు వచ్చాయని కొన్ని దివాలా తీసిన సంఘటనలు ఉండగా తమ బ్యాంకు పాతికేండ్ల ప్రస్థానంలో మరో మైలు రాయిని సాధించిందన్నారు. సుధా బ్యాంకు ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించేందుకు సహకరించిన బ్యాంకు ఖాతాదారులకు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్యాంకు చైర్మన్ మిలా మహదేవ్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కరు, శంకర్లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, బాణావత్ సుజాత, డా.మీలా సందీప్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, వస్త్ర వ్యాపారి గండూరి శంకర్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్

## పదవతరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.

**-బాలెంల హై స్కూల్ ని సందర్శించినచీ జిల్లా కలెక్టర్**

**-తేజస్ నంద్ లాల్ పవార్ ,**

**-తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేటజిల్లా బ్యూరో, డిసెంబర్31 (తరంగాలు)** సూర్యాపేట రూరల్ పరిధిలో గల బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిలబస్ నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసుకోవలని





సూచించారు.కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న 6 వ తరగతి విద్యార్థులని పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు చేప్పిన సమాధానాలకి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులకి ఫిజిక్స్ సబ్జెక్ట్ పై పలు ప్రాబ్లమ్స్ వేయగా అందరు ఆ ప్రాబ్లమ్స్ కి సరైన సమాధానం చెప్పగా కలెక్టర్ విద్యార్థులని మెచ్చుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్స్ పరిశీలించగా రైటింగ్ బాగుందని అలాగే ఇంగ్లీష్ లో విద్యార్థులు చక్కగా మాట్లాడటంతో కలెక్టర్ మెచ్చుకున్నారు.విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కి మరల వస్తా అని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి పాఠశాల స్థాయి లోనే కంప్యూటర్ లో స్కిల్స్ నేర్చుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చు అన్ని పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ బాగుందని అభినందించారు.ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, ఎం ఈ ఓ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సోమశేఖర్, సైదులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## -కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డులతో నిరసన

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత హెడ్మాస్టర్ రాములును 50 మంది మతోన్మాదులు మతోన్మాద ముసుగులో కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ,యర్రా శ్రీనివాసరావు, అంబెద్కర్ ప్రజా సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రధానోపాధ్యాయుడుపై దాడిని ఖండిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో




విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాలపైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకున్న వారు మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్,జైఅయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని, పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అని వారు విమర్శించారు. ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి,కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అని వారు ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ఎం ను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం హేయనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ లు తక్షణమే జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని,లేనట్లయితే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు,పౌర సమాజం ఖండించాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ,మాచర్ల గోపాల్,సి హెచ్ వీరభద్రం,జె. కిరణ్,గుమ్మడి భిక్షం,గొర్రిముచ్చు శాంతయ్య,మండల జగదీశ్,వ్య కా స నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు,పడిగేల నాగేశ్వరరావు,కెజికేఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ ఏ ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగా ప్రవేటి కర్ణను ఆపాలి

**సూర్యాపేటజిల్లాబ్యూరో, డిసెంబర్31(తరంగాలు)**
విద్యుత్ రంగ ప్రవేటికరణనుఆపాలని , చండీగఢ్ విద్యుత్ కార్మికులపై ఎస్మా ను ఎత్తివేయాలని స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ మంగళవారం డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల పోరాటానికి సంఘీభావ దినం సీఐటీయూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఆర్టీసీ సూర్యాపేట డిపోలో బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ జనరేటర్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను కార్పొరేట్లకు అప్పగి0చేదుకు ప్రయత్నం చేస్తుందని దీనివల్ల ప్రజలు కార్మికుల ఉద్యోగులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. తమ డిమాండ్ల హక్కుల కోసం సమ్మె చేస్తున్న చత్తీస్ ఘడ్ విద్యుత్ కార్మికులపై ఎస్మా విధించడం దుర్మార్గమన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు గుండు, రమేష్, ఉప్పు. లక్ష్మయ్య, పిచ్చయ్య, వేమారెడ్డి, వీరు, వినోద్, వెంకన్న, సతీష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ దరఖాస్తులు జనవరి 30వరకు పొడగించాలి...


## -లింగంగౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31 (తరంగాలు):**
2024-2025 విద్యా సంవత్సరానికి సంభందించిన పోస్టు మెట్రిక్ విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్మెంట్ పథకాల దరఖాస్తు ప్రక్రియ గడువు ఈ రోజుతో ముగుస్తుందని చాలా మంది విద్యార్థులు 30 శాతం పైగా విద్యార్థులు ఇంకా దరఖాస్తు చేసుకోలేదని వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని కనుక దరఖాస్తు పొడిగింపు పొడగుంపు పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# మిర్యాలగూడకు ఎస్పీ స్థాయి అధికారి ని నియమించాలి

## -జిల్లా సాధన సమితి డిమాండ్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31 (తరంగాలు):**
మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు మారం శ్రీనివాస్, మాలోథ్ దశరథ్ నాయక్ లు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, మిర్యాలగూడను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, అలాగే శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ, మిర్యాలగూడను జిల్లా స్థాయి హోదాగా గుర్తించి ఐఏఎస్ అధికారిని నియమించడం వల్ల సమస్యలు కొంతవరకు పరిష్కారం అయ్యాయి. అయితే, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఇక్కడ ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలి. దేవరకొండ వంటి ప్రాంతాల్లో ఎఎస్పీ స్థాయి అధికారిని నియమించగా, మిర్యాలగూడకు కూడా అలాంటి అవకాశాన్ని కల్పించడం అవసరం అని అభిప్రాయపడ్డారు. వారు ఇంకా మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను ఇక్కడే చెప్పుకునే అవకాశం కల్పించడంతో పాటు పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుంది. ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లే భారం తగ్గుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, కోలా సైదులు, అంజయ్య, కుక్కల సతీష్ గౌడ్, జోసెఫ్, నగేష్, శ్రీధర్, మురళీ, సైద నాయక్, ఉషనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపించండి

## -కలెక్టర్ త్రిపాఠి



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31 (తరంగాలు):**
విద్యార్థులు పదవ తరగతి పరిక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకాంక్షించారు. మంగళవారం మిర్యాలగూడలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, విద్యార్థుల చదువు పరిస్థితిని సమీక్షించారు తనిఖీ సందర్భంగా పదవ తరగతి గణితం క్లాస్‌కి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో సామర్థ్య పరీక్ష నిర్వహించారు. లెక్కలను బోర్డుపై వ్రాయించి విద్యార్థుల జవాబులు పరిశీలించారు. విద్యార్థులకు మీకు ఏ సబ్జెక్టు ఇష్టం హాస్టల్‌లో ఉండే వారు ఎంతమంది వంటి ప్రశ్నలు అడిగి వారి అభిరుచులు, సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వంటగదిని తనిఖీ చేసిన కలెక్టర్, భోజన వసతులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వంటగదిలో బల్లులు, పురుగులు రాకుండా కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. అలాగే, నూతన డైనింగ్ హాల్లో ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి రానున్న పరిక్షలలో ప్రతిభ చూపాలి. పాఠశాలలో ఎలాంటి ఆసౌకర్యాలు ఉంటే చర్యలు తీసుకుంటాం,"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, మండల విద్యాశాఖ అధికారి బాలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా భద్రత తనిఖీలు చేపట్టిన జిల్లా పోలీసు సెక్యూరిటీ సిబ్బంది.



**సూర్యాపేటజిల్లాబ్యూరో, డిసెంబర్31(తరంగాలు)**
నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది, యువత ఆదర్శంగా ఉండాలని ఉత్సవాలు జరుపుకునే వారు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఇండ్లలో వేడుకలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈరోజు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో బస్టాండ్ లు, రద్దీ ప్రాంతాల లో, దేవాలయాల వద్ద దర్శనం దృష్ట్యా ముందస్తుగా భద్రత పరిశీలన చేసినారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట డిసెంబర్ 31 తరంగాలు:**
నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం 2025 సందర్భంగా ఆరంభ వేడుకలలో యువత జాగ్రత్తగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టకుండా వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు నూతన సంవత్సరంలో ఆకాంక్షలు కొత్త ఆలోచనలు స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణ నిబద్ధత పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని యువతను ఉద్దేశించి తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31(తరంగాలు):**
మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం 2025 సందర్భంగా ఆరంభ వేడుకలలో యువత జాగ్రత్తగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టకుండా వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు నూతన సంవత్సరంలో ఆకాంక్షలు కొత్త ఆలోచనలు స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణ నిబద్ధత పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని యువతను ఉద్దేశించి తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్ ను సన్మానించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా భాధ్యతలు నిర్వహిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన ఎస్ కె. గౌస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్,ఆర్ ఐ కామరాజు,సురేష్,పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంను కలిసిన ఎడ్ల వెంకటయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 31, (తరంగాలు):** ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య. అనంతరం జఫర్గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి పనుల గురించి మాట్లాడగా దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

# రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం పరిధిలోని మిట్టగూడెం లో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కొత్వాల సందర్శించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు ప్రభుత్వ బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు.రైతుల సంక్షేమానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొత్వాల అన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు.ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు.రైతులకు ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని,త్వరలోనే రైతు భరోసా పథకం చేపట్టనున్నదని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్రం ఇంచార్జి,స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్నీ రంగాల్లో రాణించాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మున్నూరు కాపు కులస్థులు అన్నీ రంగాల్లో రాణించి,సేవా కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం పరిధిలోని మొండికుంట గ్రామంలో సోమవారం అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను కొత్వాల ఆవిష్కరించారు.నూతన సంవత్సరం కేక్ ను కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు ఎలాంటి విభేదాలు లేకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు.తానెప్పుడూ మున్నూరు కాపులకు అందుబాటులో ఉంటాననీ,వారికి తన వంతు సహకారం అందిస్తానని కొత్వాల అన్నారు.కొత్వాలను ఘనంగా మున్నూరు కాపు సంఘం సన్మానించింది.ఈ సందర్భంగా అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా, బొకే, మొమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు, ఆసా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కాసరబాధ రాములు,కోలా నాగేశ్వరరావు, పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, తోట శ్రీనివాసరావు,పులి సత్యనారాయణ,మాలోత్ కోటి నాయక్, కమటం సురేష్,ఆవుల రవి, నల్లపాటి సత్యనారాయణ,యువజన సంఘం అధ్యక్షులు పర్వత సురేష్, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, సబ్-కలెక్టర్ పరిశీలన





**మిర్యాలగూడ ఆర్సీ డిసెంబర్ 31 (తరంగాలు):** జిల్లా కలెక్టర్ నల్లగొండ మరియు సబ్-కలెక్టర్, మిర్యాలగూడ డివిజన్ పరోధిలోని మిర్యాలగూడ మండలం అలగడపలో ఉన్న పీహెచ్‌సీ (ప్రైమరీ హెల్త్ సెంటర్) కేంద్రాన్ని మరియు మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగరులో ఉన్న యుపిహెచ్‌సీ (ఉప ప్రైమరీ హెల్త్ సెంటర్) కేంద్రాన్ని పరిశీలించారు. ఆపై, మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌ను కూడా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మిర్యాలగూడ, డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ, మున్సిపల్ కమీషనర్, మిర్యాలగూడ మరియు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు






**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**-హైదరాబాద్,ఖమ్మం,భద్రాచలం,మణుగూరులలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర సంబరాలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆచార సంప్రదాయాలకు ప్రతీక నూతన సంవత్సరం వేడుకలు జాతీయ సఖి మహిళ మండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని సఖి జాతీయ మహిళా మండలి తరపున కోరుకుంటున్నామని సఖి జాతీయ మహిళా మండలి ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ కోరుకున్నారు.భారతదేశంలోని ప్రజలు పాడిపంటలతో రైతాంగం వ్యవసాయ కూలీలు సంతోషంగా ఉండాలని,వివిధ డిపార్ట్మెంట్లలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు తమ బాధ్యతలలో సంతోషాలతో నిండి ఉండాలని, వికలాంగులు, వితంతువులు,అవ్వ తాతలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు,అందరూ దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలని సఖీ జాతీయ మహిళా మండలి తరపున కోరుకుంటున్నట్లు పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్, ప్రతినిధి, డిసెంబర్ 31,(తరంగాలు):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మీకు ఇచ్చిన హామీల్లో ప్రధాన అంశాలను పరిష్కరించుకోగలిగామని తెలిపారు. ఈ ఏడాది కాలంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం సహకారంతో మొత్తం 750కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానన్నారు. అందులో ప్రధానంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, 100పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ , స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ గా చేసుకోవడంతో పాటు సాగునీటి కోసం ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించుకోబోతున్నామని అన్నారు. 2025 నూతన సంవత్సరంలో కూడా మీ అందరి సహకారం, భాగస్వామ్యంతో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడంతో పాటు పేద వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించబోతున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో నా వెన్నంటే ఉంటూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్ష నెరవేరాలని అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మరోసారి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ర్యాష్ బైక్ డ్రైవింగ్ లు,అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధం**

**-31 రాత్రి పటిష్టంగా పోలీస్ నిఘా పర్యవేక్షణ**

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే**

**-తల్లాడ ఎస్.ఐ బి. కొండలరావు హెచ్చరిక**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తల్లాడ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతం వాతావరణంలో జరుపుకోవాలని యస్ఐ బి.కొండలరావు సూచించారు. ప్రశాంతవాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్.ఐ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం,రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం,మాదక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి తదితర మత్తు పదార్థాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారిని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్.ఐ వెల్లడించారు. కాగా మండల ప్రజలకు ఎస్.ఐ కొండలరావు ఈ సందర్భంగా ముందస్తుగా నూతన సంవత్సర

# 'లక్ష డప్పులు-వేల గొంతులు

# విజయవంతం చేద్దాం..

**-బీసీ కవులు, కళాకారులు.**

**-30 ఏళ్ల నా పోరాటం సాధించి తీరుతా.. మందకృష్ణ మాదిగ**

**-మాలా మాదిగలు వాటాలు పంచుకోవడం ప్రజాస్వామికమే..దరువు అంజన్న**




**తరంగాలు కుత్బుల్లాపూర్**
ఎస్సీ ఏబీసీడీ ల వర్గీకరణ ముమ్మాటికి ప్రజాస్వామ్యమైనదని గత 30 సంవత్సరాలుగా మాదిగల ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం ఎడతెరిపి లేకుండా సాగిందని నేడు చివరి దశలో ఉండగా అడ్డుకాలేయడం సమంజసం కాదని మాదిగలు మాదిగ ఉప కులాలు వాస్తవానికి వెనుకబడి ఉన్నాయని అందుకే వారికి న్యాయం జరగాలని రేపు జరగబోయే లక్ష డబ్బులు వేదమంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమవుతామని బీసీ కవులు, కళాకారులు అన్నారు.మేడ్చెల్ జిల్లా షాపూర్ నగర్, ఏఐటీయూసీ భవన్లో ప్రముఖ కవి గాయకులు ఓయూజేఏసీ ఉద్యమ నేత దరువు అంజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య ఆతిదిగా మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చేస్తామని ముందుకొచ్చిన ప్రతి పార్టీకి మద్దతు తెలిపాం.నేను ఏ పార్టీలో చేరలేదు,భవిష్యత్తులో కూడా చేరనన్నారు ఇప్పటి వరకు నా కండువా మారలేదు, భవిష్యత్తులోనూ మారదన్నారు.జాతి కోసమే ఏ పార్టీకైనా మద్దతు ఇచ్చాం. ఏ పార్టీతోనైనా యుద్ధం చేశామన్నారు.టీడీపీ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు కూడా మద్దతు ఇచ్చాం.. చివరకు ప్రధానమంత్రి ఇచ్చిన హామీతో బీజేపీకి మద్దతు ఇచ్చామన్నారు.

మేము చివరికి మద్దతు ఇచ్చింది బీజేపీకి.మొదటి టీడీపీ తరువాత కాంగ్రెస్,ఉద్యమ కాలంలో బీఆర్ఎస్ లకు అలాగే గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా మద్దతు ఇచ్చామన్నారు.మా నిర్ణయాలు మా జాతి కోసమే తప్ప వ్యక్తిగతం కాదని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అవిడఫిట్ దాఖలు చేసింది.తద్వారానే ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైందన్నారు.కాంగ్రెస్ లో మాలలకు పలుకుబడి ఎక్కువని దేశంలో మూడు పదవులు ఉన్న కుటుంబాల్లో గాంధీ కుటుంబం తరువాత మళ్ళీ మాలలకే ఉందన్నారు.ఖర్గే కుటుంబంలో మూడు పదవులు , వివేక్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నాయి.రెడ్డి కులస్తుల కుటుంబాలలో కూడా మూడు పదవులు లేవు కానీ మాలలకి ఉన్నాయి.ఇది వారి పలుకుబడికి సాక్ష్యం..ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి బలమైన ప్రయత్నాలు చేస్తున్నారు.ఇన్ని రోజులు తెర వెనుక ఉండి ఎస్సీ వర్గీకరణను అడ్డుకున్న వాళ్ళు ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు.వారి పలుకుబడిని ఉపయోగించి ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నారు.

వారికి లక్షల కోట్ల డబ్బులు , టీవీ, పేపర్, మీడియాతో పాటు రాజకీయ ప్రాబల్యం ఉంది.అలాంటి బలవంతులతో మాదిగలు పోరాడాల్సి వస్తుంది.ఎస్సీ వర్గీకరణ మీద రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నట్లు కనపడినప్పటికి ఆయన మీద మాలల ప్రభావం తీవ్రంగా ఉంది.ఇటీవల మాదిగల మేధావుల సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం కానీ అడ్డుకునే శక్తులు బలంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు .నాటి కన్నా నేడు ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాలలు శక్తినంతా ప్రయోగిస్తున్నారు .అందువల్లే ఎస్సీ వర్గీకరణ జాప్యం జరుగుతుంది.ఈ అడ్డంకులను ఎదుర్కొని జాతిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉంది.వివేక్ వెంకటస్వామి దగ్గర లక్షల కోట్ల డబ్బులు ఉన్నాయి..మాదిగల దగ్గర లక్షల డప్పులు ఉన్నాయన్నారు.ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది ,ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందన్నారు.ఈ అంతిమ పోరాటానికి డప్పులతోనే సిద్ధం అవుదాం.ముప్పై ఏళ్ల పోరాటంలో కళాకారుల పాత్ర పరిమితంగా ఉందన్నారు.కానీ అంతిమ పోరాటంలో జాతిని గెలిపించాల్సిన బాధ్యత కళాకారులదే... కళా నాయకులదే...ఎస్సీ వర్గీకరణ మీద జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన...ఈ చారిత్రక కార్యక్రమంలో కళాకారులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి.జనవరి 3 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు విజయవంతం కోసం రథయాత్రలు ఆరంభం.ఫిబ్రవరి 3 న ఛలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగ గుండెల చప్పుళ్ళు...125 అడుగుల అంబెద్కర్ విగ్రహం నుండి మహా ప్రదర్శన ప్రారంభమై నెక్లెస్ రోడ్ మీదుగా బయలుదేరి సంజీవయ్య పార్క్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, దండోరా ఇంచార్జి జాతీయ అధ్యక్షుడు ఎన్ వై అశోక్ మాదిగ,పాటమ్మ రాంబాబు,సిపిఐ ఉమా మహేష్, బీసీ ఉద్యమ నేత, బత్తుల సిద్దేశర్లు, కవి భైరాగి మోహన్, వెంకటాచారి, భాస్కర్ చారీ,ముత్యపాగ మల్లేష్, దుడ్డు రాహుల్, సాయిరాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి నాయక్ తండాను అమీనాబాద్ లో విలీనం చేయాలనే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-మాజీ ఎమ్మెల్యే.పెద్ది.సుదర్శన్ రెడ్డి**





**నర్సంపేట ఆర్సి,డిసెంబర్ 31, తరంగాలు:**
చెన్నారావుపేట మండలం పత్తినాయక్ తండా ఘటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. గిరిజనుల స్వయం పాలనకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.పత్తినాయక్ తండా గ్రామపంచాయతిని అమీనాబాద్ లో విలీనం చేయాలనే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తండాలు ఆత్మగౌరవం,స్వయం ప్రతిపత్తితో బ్రతకాలనే ఉద్దేశంతో నాడు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారు కేసీఆర్ అందులో బాగంగానే నర్సంపేట నియోజకవర్గంలో 76 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసాం. తండాలకు రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది..వివిద దశల్లో ఉన్న రోడ్డు పనులను వెనక్కి పంపి తండాల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్ ది. ఎమ్మెల్యే సొంత గ్రామంలో పత్తి నాయక్ తండాను విలీనం చేయాలనుకోవడం తండావాసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అవుతుంది. తండా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా భయటవారిని తీసుకువచ్చి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం. గ్రామసభ అనేది గ్రామస్తులు,గ్రామ సంబందిత అధికారుల సమక్షంలో జరగాలి..అలాంటిది గిరిజనేతర,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల సమక్షం వారి అభిప్రాయాన్ని తండావాసులపై రుద్దటాన్ని ఖండిస్తున్నాం. అదికారులు, పోలీసులను అడ్డు పెట్టుకుని గ్రామస్తుల సమ్మతి లేకుండా గ్రామసభ నిర్వహించాలనుకోవడం మూర్కత్వం కాదా. గిరిజను లు స్వయంపాలన లో బ్రతకడం ఎమ్మెల్యే మాదవరెడ్డికి ఇష్టం లేదా. మిగిలిన 76 తండా,గ్రామపంచాయతీలను విలీనం చేసి గిరిజనులకు స్వయంపాలనను దూరం చేసే కుట్రలో బాగమే నేటి సంఘటన. కాంగ్రెస్ నాయకులకు పోలీసులు,అదికారులు వంతపాడటం హేయమైన చర్య,గ్రామపంచాయతీల ఉనికి ప్రశ్నార్ధకం చేసేదిగా ఎమ్మెల్యే తీరు ఉంది. సొంతగ్రామంలోనే ప్రజలు తిరగబడే స్థితికి వచ్చింది,ఇది ఇలాగే కొనసాగితే గిరిజన లోకం మీకు తగిన బుద్ది చెబుతుంది. తండాలకు రోడ్లను అడ్డుకున్నదే కాక, గ్రామపంచాయతీలుగా ఉన్న తండాలను విలీనం చేయాలనుకోవటం ఎమ్మెల్యేకు గిరిజనుల పట్ల ఉన్న చిన్నచూపుకు ఇది నిదర్శనం. మీరు చేసిన ఈ దుశ్చర్యను తండా వాసులు వ్యతిరేఖిస్తుంటే పోలీసులు,అదికారులను తీసుకెల్లి భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదు. వెంటనే ఈ ఆలోచనను విరమించుకోండి. ముమ్మాటికి ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అని హెచ్చరించారు.

## పాలేరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కందాళ. పాలేరు మాజీ శాసనసభ్యులు..



**పాలేరు ఆర్సీ .31డిసెంబర్ (తరంగాలు)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ ప్రజలకు పాలేరు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. కందాళ ఉపేందర్ రెడ్డి తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా,మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు కందాళ హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఉపేందర్ రెడ్డి యువతను కోరారు.కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ శాసనసభ్యులు.కందాళ ఉపేందర్ రెడ్డి అభిలషించారు.

## అర్ధరాత్రి అకస్మాత తనిఖీలతో డ్రంకెన్ డ్రైవ్ వాహనాలను పట్టుకున్న డీఎస్పీ





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబరు31 (తరంగాలు):**
నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చెబుత్ర నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో, 30/31 డిసెంబరు అర్ధరాత్రి (సమయానికి) మిర్యాలగూడ పట్టణంలోని నాలుగు ప్రాంతాలలో అకస్మాత తనిఖీలు చేపట్టారు. ఇందులో 25 వాహనాలను మరియు 30 మందిని పట్టుకుని, 16 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.పట్టుబడిన వాహనాల డాక్యుమెంట్లను పరిశీలించి, చట్టబద్ధమైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అలాగే, వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో అర్ధరాత్రి రోడ్డుపై కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడమని హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ ఏ. సైది రెడ్డి, అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్, మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-నూతన సంవత్సరంలో నూతన ప్రణాళికతో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలి: సాదేఖా బేగం ఖాదర్**

**-నూతన ఏడాది కాలని వాసులకు సరికొత్త ఉత్సాహాన్నివ్వాలి**



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 31(తరంగాలు):**
28 వార్డు కాలనీ వాసులకు,ప్రజలందరికీ, విద్యార్థులకు నూతన సంవత్సరం-2025 శుభాకాంక్షలు కౌన్సిలర్ సాదేఖాబేగం ఖాదర్ తెలిపారు.నూతన ఆశలు,ఆశయాలతో ప్రతీ ఒక్కరూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని,జీవితం పట్ల సరైన దృక్పథం, సంకల్ప బలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీకృతులవుతారని అన్నారు.ఎన్నో అవాంతరాలు, సమస్యలు,వివక్షను ఎదుర్కుంటూనే లక్ష్య సాధన కొరకు పట్టు విడవకూడదని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో మీ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నిండాలని,మీరు అనుకున్న పనులు సంకల్ప శక్తితో సాధించి,ముందుకు వెళతారని ఆశిస్తున్నానని అన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే గత చేదు అనుభవాలను ఎప్పటికీ గుర్తు చేసుకోకూడదని,కేవలం భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టి సారిస్తే విద్యార్థులు అందరూ తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలాగా ఉండవు,వాటిని గమనించాలి దానిని బట్టి నడుచుకోవాలని అన్నారు.

## స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**-నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటస్వామి**



**జఫర్గడ్ ప్రతినిధి డిసెంబర్ 31 (తరంగాలు):**
స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య2025 ఆనందాల సంవత్సరం కావాలని ప్రతి ఇంట నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో వెల్లువిర్యాలని సంపద సమృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరా కాలంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేయాలని కోరారు.

## నల్లబెల్లి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**-నల్లబెల్లి ఎస్ఐ.వి. గోవర్ధన్**



**నల్లబెల్లి, డిసెంబర్ 31, తరంగాలు:**
యువత శాంతియుత వాతావరణం లో స్నేహ సంబంధాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని నల్లబెల్లి ఎస్సై. వి. గోవర్ధన్. తెలిపారు డిసెంబర్ 31 మంగళవారం రాత్రి 7 గంటల నుండి 01 జనవరి 2025 బుధవారం ఉదయం ఐదు గంటల వరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారము నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే వారిపై పోలీస్ శాఖ తగు చట్టరీత్యా చర్యలు తీసుకుంటుంది..కావున మండల ప్రజలు పోలీస్ శాఖ సూచనకు అనుగుణంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించుకుని పోలీస్ శాఖకు సహకరించాలి ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై వి గోవర్ధన్ తెలిపార్ను.

## పల్లెర్ల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించిన డీఆర్డీఓ నాగిరెడ్డిలి





**ఆలేరు ఆర్సీ, డిసెంబరు31 (తరంగాలు)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో జిల్లా గ్రామీణాభివృది అధికారి (డీఆర్డీఓ) టి నాగిరెడ్డి మంగళవారం రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న బోజన వసతులను పరిశీలించి , విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది .తరువాత ఉపాధి హామిలో చేపడుతున్న నర్సరీ మొక్కల పెంపకంనీ పరిశీలించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉపాధి హామీ పథకం ఏపీఓ బి రమేష్, పంచాయతీ కార్యదర్శి,ఎఫ్ఏ జి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో స్పెషల్ ఆఫీసర్ అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు



**తరంగాలు డిసెంబర్ 31 చెన్నారావుపేట**
మంగళవారం చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ప్రజాపాలన కార్యక్రమం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల ఇంటి వద్దకు వెళ్లి ఆన్లైన్ సర్వే నిర్వహిస్తున్న చెన్నారావుపేట మండలం స్పెషల్ ఆఫీసర్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ సర్వేకు ప్రజలు సహకరించాలిని సూచించారు అలాగే ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి వారి కలలను నిజం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ గర్నెపెల్లి రాజు. డప్పేట గణేష్. విజయలక్ష్మి. రజిత. సెల్ఫ్ ఎస్ హెచ్ జి. శ్రీలత ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్. గణపతి రెడ్డి. వీరారెడ్డి

# లంబాడీల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

**-లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవత్ వాసు నాయక్**



**నర్సంపేట డిసెంబర్ 31 తరంగాలు:**
తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లంబాడీలకు దక్కాల్సిన హక్కులను కాలరాస్తోందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవత్ వాసు నాయక్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలంలో నూతనంగా ఏర్పడిన పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీని విలీనం చేసే విధానాన్ని ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే వెంటనే విరమించుకోవాలని వాసు నాయక్ కోరారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వాసు నాయక్ మాట్లాడుతూ లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా 500 జనాభా గల లంబాడి గిరిజన తండాలను గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడి హక్కుల పోరాట సమితి చేసే పోరాటాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో 3760 తండాలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది లంబాడి గిరిజన యువతి యువకులకు రాజకీయ అవకాశం కల్పించిందని నిరుద్యోగ యువతీ యువకులకు రాజకీయాలలో సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులుగా సేవ చేసే అవకాశం దొరికిందని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో మొత్తం 179 గ్రామపంచాయతీలకు గాను 76 గ్రామపంచాయతీలో కేవలం నూతనంగా ఏర్పడిన తండాల పంచాయతీలు మాత్రమేనని తద్వారా ఈ నియోజకవర్గంలో 76 మంది నూతన సర్పంచులు అయ్యారని 1997 సంవత్సరంలో లంబాడ హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి లంబాడీల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం వారికి రావలసినటువంటి భారత రాజ్యాంగబద్ధంగా హక్కులకై సుదీర్ఘంగా అనేక ప్రభుత్వాలతో కొట్లాడి సైకిల్ యాత్ర పాదయాత్ర రాస్తారోకోలు ధర్నాలు అనేక బహిరంగ సభలు ఎన్నో కష్టాలు పడి ఈరోజు మా యొక్క ప్రధానమైన డిమాండ్ 500 జనాభా గలిగిన లంబాడి గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించాలని మేమంతా మంది మాకంత వాటా కావాలని లంబాడీల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం మూడు డిమాండ్లతో 27 సంవత్సరాలుగా విద్యా ఉద్యోగ ఎన్నో అవకాశాలను పోగొట్టుకొని వారి హక్కుల సాధనకై పోరాటంలో ముందుండి సాధించడం జరిగిందన్నారు అటువంటి గ్రామపంచాయతీలను ఆమ్లెట్ గ్రామాలలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు గతంలోనే తండాలకు గ్రామాలకు మధ్య ఎంతో దూరం ఉండడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే బడ్జెట్ కేవలం గ్రామ పంచాయతీల వరకే వాడుకోవడం జరిగిందని కానీ గ్రామం నుంచి తండా ఒక కిలోమీటర్ రెండు కిలోమీటర్ల వ్యవధిలో ఉంటే కనీసం మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నోచుకోలేనటువంటి అనేక తండాలు తండా నుంచి గ్రామానికి రావాలంటే సరైన రోడ్డు సౌకర్యాలు లేక కరెంటు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతూ వారి యొక్క జీవన విధానాన్ని కొనసాగించారని అటువంటి విధానానికి స్వస్తి పలకాలని లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితంగానే ఈరోజు తండాలకు సైడ్ డ్రైనేజీలు కరెంటు రోడ్డు మంచినీటి సౌకర్యాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అటువంటి పరిస్థితి ఉన్న తండాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడదీసి గ్రామాలలో తండాలను విలీనం చేయడం వలన అక్కడ ఉన్నటువంటి తండాలలో లంబాడి గిరిజనులకు రాజకీయ అవకాశం కోల్పోతున్నారని ఈ ఆలోచనకు తక్షణమే స్వస్తిపలకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తండాల గిరిజనుల లంబాడీల ఓట్లతో గద్దెనెక్కినటువంటి విషయాన్ని మర్చిపోవద్దని కోరారు తండాల అభివృద్ధిని చేయాల్సింది పోయి ఉన్న తండాలను గ్రామాలలో విలీనం చేసే ఆలోచన మీకు ఎందుకు వస్తుందోనని తెలియడం లేదన్నారు తండాలలో మౌలిక సదుపాయాలు విద్యా ఉద్యోగ అవకాశాలు రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించి వారిని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు బలవంతంగా పోలీసు బలగాలతో తండాలలో చొరబడి అక్కడ ఉన్నటువంటి గిరిజన సర్పంచులను ఎంపీటీసీలను జడ్పిటిసిలను బెదిరిస్తూ బలవంతం చేసే ఆలోచన విధానాన్ని తక్షణమే మార్చుకోవాలని డిమాండ్ చేశారు నర్సంపేట నియోజకవర్గం లోని గిరిజన ప్రజాప్రతినిధులారా కొత్తగా ఏర్పడినటువంటి గ్రామపంచాయతీ సర్పంచులు ఒకసారి ఆలోచించాలని కోరారు తక్షణమే విలీనం అనే విధానాన్ని తిప్పి కొట్టాలని లంబాడి పోరాటానికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు త్వరలో తండాల గ్రామాలలో విలీనం అనే విధానం పై భారీ ఎత్తున కార్యచరణ తీసుకొని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాన్ని ఆలోచిస్తున్నట్లు కావున ఎవరి ఒత్తిళ్లకు బలవంతలకు భయపడకుండా విలీన ప్రక్రియను అడ్డుకోవాలని గిరిజనులను కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి భూక్య జగన్ నాయక్ జాటోతు భీమ్లా నాయక్ జాటోతు తిరుపతి నాయక్ భూక్య వెంకన్న బానోతు వెంకన్న ధారావత్ సుభాష్ బోడ మురళి నాయక్ భూక్య వెంకన్న చాందావాత్ వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు31 (తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలు ఆత్మకూరు(ఎం) మండల యువకులకు శుభ సాయంత్రం.మంగళవారం రోజు 2024 డిసెంబరు 31 చివరిరోజు అని బైకులకు సైలెన్సర్లు ఊడదీసి ఓవర్ స్పీడ్ గా రాష్ డ్రైవింగ్ చెయ్యడం లాంటివి చెయ్యకండి అని అన్నారు. ఇదే చివరి సంవత్సరం కాదు మళ్ళీ వచ్చే సంవత్సరం కూడా వస్తుంది. కావున అందరూ కూడా మంచిగా కలిసిమెలిసి ఉండి పోలీసు శాఖ వారికి సహకరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామనీ ఆత్మకూరు(ఎం) ఎస్సై కృష్ణయ్య యువతను, ప్రజలను కోరారు. రాత్రి వేళలో మద్యం సేవించి వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు డంక్ అండ్ డ్రైవ్ చేపట్టి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వారికి జీవితాన్ని కుటుంబ సభ్యులను గుర్తు చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై కృష్ణయ్య, పోలీసు సిబ్బంది.

## కూరెళ్ళ గ్రామంలో బిజెపి భూత్ అధ్యక్షుల నియామకం



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు31(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ భూత్ అధ్యక్షులుగా బోయిన్ మచ్చ గిరి, నార్కెట్ పల్లి సహదేవ్ లనీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుదగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్, భూత్ అధ్యక్షుడు కే నరసింహ, అంజయ్య, బోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో బీటెక్ విద్యార్థి మృతి



**నల్లబెల్లి, డిసెంబర్ 31, తరంగాలు:**
నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన మార్త. సృజన కరెంటు షాక్ తో మృతి చెందిన సంఘటన గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన మార్త రాజమౌళి శోభ దంపతుల కుమార్తె సృజన (20) బీటెక్ సెకండ్ ఇయర్ హాస్టల్లో ఉంటూ చదువుతుంది రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన సృజన మంగళవారం తల్లితండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి టీవీ పక్కన పడి ఉండడం గమనించి కరెంటు షాక్ తగిలి ఉండవచ్చని గ్రామస్తులు తెలిపారు సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**-చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువ నాయకుడువట్టి శ్రీనివాస్ రెడ్డి**



**తరంగాలు,డిసెంబర్ 31 చెన్నారావుపేట,**
మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువ నాయకుడు వట్టి శ్రీనివాస్ రెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా జనవరి 01 అందరూ మద్యం కు దూరంగా ఉండి వారి వారి కుటుంబ సభ్యులతో క్షేమంగా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# బిజినెస్

## లక్షల కోట్లు పెరిగిన సంపద



మదుపరుల పంట పండింది. 2024లో దేశీయ ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన వారి సంపద రూ.77.66 లక్షల కోట్ల మేర పెరిగింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా అన్ని అనుకూల పవనాలు వీయడంతో మదుపరులు భారీ లాభాలను ఆర్జించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతోపాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ జెండా ఎగురవేయడంతో సూచీలు కదంతొక్కాయి. దీంతో ఈ ఏడాది బీఎస్ఈ సెన్సెక్స్ ఎనిమిది శాతం మేర లాభపడింది. బుల్స్, బేర్స్ మధ్య జరిగిన యుద్ధంలో బుల్స్ విజయకేతనం ఎగురవేసింది. గడిచిన 12 నెలల్లో నాలుగు నెలలు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోగా మిగతా ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయికి ఎగబాకాయి. 2024లో సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు లేదా 8.16 శాతం, నిఫ్టీ 1,913.4 పాయింట్లు లేదా 8.80 శాతం చొప్పున పెరిగాయి. దీంతో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ విలువ రూ.77,66,260.19 కోట్లు పెరిగి రూ.4,41,95,106.44 కోట్లు(5.16 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. ఈ ఏడాది ఏప్రిల్ 8న తొలిసారిగా బీఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్లు దాటింది. క్రితం ఏడాది జూలైలో రూ.300 లక్షల కోట్లు అధిగమించింది.

# బంగారం ధగధగలు..

### 2024లో 23 శాతం రిటర్న్స్.. వెండిపై 28 శాతం లాభాలు..!

పండుగలు.. పబ్బాలు.. పెండ్లిండ్లు.. శుభకార్యాలకు భారతీయులు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. దీంతోపాటు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామం బంగారం. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ఒడిదొడుకులు ఇలాగే కొనసాగడంతోపాటు అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాలతో 2025లో దేశీయ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.85 వేల నుంచి రూ.90 వేల వరకూ దూసుకెళ్తుందని



నిపుణులు అంచనా వేస్తున్నారు.

### 23 శాతం పెరిగిన బంగారం ధరలు

ప్రస్తుతం దేశ రాజధానిలో స్పాట్ మార్కెట్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.79,350 వద్ద పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో పది గ్రాముల బంగారం రూ.76,600 వద్ద ట్రేడయింది. 2024 జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.63,870 పలికింది. నాటి నుంచి ఇప్పటి వరకూ బంగారం ధర 23 శాతం పెరిగింది. అక్టోబర్ 30న తులం బంగారం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ఏడాది ప్రారంభంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2062 డాలర్లు పలికితే.. అక్టోబర్ 31న 2790 డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గ్లోబల్ మార్కెట్ ధరల ప్రకారం బంగారంపై 28 శాతం రిటర్న్స్ లభిస్తాయి

# కార్ల ధరలకు రెక్కలు

నూతన సంవత్సరంలో కార్లను కొనుగోలుచేయాలనుకునేవారికి ఆటోమొబైల్ సంస్థలు షాకిచ్చాయి. నిర్వహణ ఖర్చులతోపాటు ఉత్పత్తి వ్యయం పెరిగిందన్న సాకుతో వాహన సంస్థలు ధరలను 4 శాతం వరకు సవరిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించాయి.ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీతోపాటు జీప్, సిట్రాయిన్, స్కోడా, ఫోక్స్‌వ్యాగన్, హ్యుందాయ్, కియా, ఎంజీ, టాటాలతోపాటు లగ్జరీ కార్ల సంస్థలైన మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యూలు తమ వాహన ధరలను 4 శాతం వరకు సవరిస్తున్నట్లు ప్రకటించాయి కూడా. ఆయా మాడళ్ల ధరలు బట్టి ఒక్క శాతం నుంచి 4 శాతం వరకు ప్రియంకానున్నాయి.



# రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు

### సిడ్నీలో జరగనుందే చివరి టెస్టే కానుందా? జాతీయ మీడియా అనేక కథనాలు

టెస్టుల్లో ఘోరంగా విఫలమవుతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు వేస్తున్నాడు. జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరగనున్న చివరి టెస్టే రోహిత్ కెరీర్‌లో చివరి టెస్టు కానుందని తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. రోహిత్‌తో పాటు కోహ్లీ కూడా టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాలనే ఒత్తిడి పెరుగుతోంది. గత కొన్నాళ్లుగా టెస్టుల్లో పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చిన రోహిత్ శర్మ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోనూ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా విఫలమవుతున్న రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ మేరకు మెల్‌బోర్న్ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగే ఐదో టెస్టు తర్వాత టెస్టు కెరీర్‌కు గుడ్ బై చెప్పాలని రోహిత్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లు రోహిత్‌తో



మాట్లాడారని కానీ, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ అదృష్టం కలిసొచ్చి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ వరకు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని సెలక్టర్లు రోహిత్‌ను ఒప్పించే అవకాశం ఉంది. భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీలో కంగారులతో జరిగే ఐదో టెస్టు రోహిత్‌కు కెరీర్‌లో చివరి టెస్టు కానుంది. సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టు కోసం పరుగులు సాధించలేకపోతున్నారని సునీల్ గావస్కర్ వంటి మాజీ క్రికెటర్లు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. కెప్టెన్సీలో సైతం రోహిత్ తీసుకున్న నిర్ణయాలు జట్టుకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో బుమ్రా నేతృత్వంలో విజయం సాధించిన టీమ్?ఇండియా, రోహిత్ నాయకత్వ బాధ్యతలు చేపట్టగానే తిరోగమనంలో పయనిస్తోంది. సిరీస్‌లో 1-2తో వెనకబడింది. ఆస్ట్రేలియాతో ఆడిన మూడు టెస్టుల్లో 6 ఇన్నింగ్స్‌లు ఆడిన రోహిత్ శర్మ కేవలం 31 పరుగులే చేశాడు. అదే సమయంలో బుమ్రా ఈ సిరీస్‌లో 30 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉండటం గమనార్హం. మెల్‌బోర్న్ టెస్టులో ఓడి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఎంతో అదృష్టం కలిసి రావాలి. టీమ్‌ఇండియా ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉండాలంటే ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగే చివరి టెస్టులో తప్పక గెలవాలి. ఓడినా లేదా డ్రా చేసుకున్నా భారత్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. సిడ్నీ టెస్టులో గెలిచినా భారత్ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. జనవరి ఆఖరిలో ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ను శ్రీలంక 2-0తో కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్‌కు చేరుతుంది.ఒక వేళ భారత్, ఆసీస్ మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసి శ్రీలంక 2-0తో కంగారులపై గెలిస్తే లంకేయులు తుది పోరుకు అర్హత సాధిస్తారు. భారత్‌తో ఒక టెస్టు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడాల్సి ఉన్న ఆస్ట్రేలియా ఈ మూడింటిలో ఒక్కటి గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటుంది.ఇప్పటికే దక్షిణాఫ్రియా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంది. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య ఐదో టెస్టు ప్రారంభం కానుంది.

# హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్

విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర



బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.

# స్పోర్ట్స్

## రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం

### -45 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు



శ్రీలంకతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలకంపై న్యూజిలాండ్ 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. బే ఓవల్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో మార్క్ చాప్‌మన్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 42 పరుగులు చేశాడు. ఓపెనర్ రాబిన్ సన్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. చివరల్లో వికెట్ కీపర్ మిచెల్ హెూ ధాటిగా ఆడాడు. 19 బంతుల్లో 41 పరుగులు చేసిన నాటౌట్ గా నిలిచాడు. 4 ఫోర్లు 2 సిక్స్ లో కొట్టాడు. ఫిలిప్స్ 23 పరుగులు చేయగా.. మిచెల్ 18 పరుగులు చేశాడు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. తుషర, పతిరన ఒక్కో వికెట్ తీశారు. 187 పరుగులు విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటగా లంక బ్యాటర్లు ధాటిగా ఆడారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఓటమి పాలయ్యారు. కుశాల్ పెరారే 35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లతో 48 పరుగులు చేశాడు. నిస్సాంక 28 బంతుల్లో 3 ఫోర్లు 2 సిక్స్ లతో 37 పరుగులు చేశాడు. అసలంక 27 పరుగులు చేయగా.. మిగతా వారంతా తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. కివీస్ బౌలర్లలో జాకాబ్ డుఫ్పీ 4 వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రాస్ వెల్, ఫ్లాక్స్ ఒక్కో వికెట్ తీశారు. మూడో టీ20 జనవరి 2న జరగనుంది. మొదటి టీ20లో కూడా శ్రీలంక ఓడిపోయింది. మొదటి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ 62, బ్రాస్ వెల్ 59 పరుగులు చేశారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. నిస్సాంక 90 పరుగులు చేశాడు. అయినా జట్టును గెలిపించలేకపోయాడు.



# తన వల్లే ఈ అవకాశం వచ్చింది

## సమంతకు థాంక్స్ చెప్పిన క్రీర్తిసురేష్

మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.



# మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు.. డ్రగ్స్ ఎందుకు..?

## -వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్

న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.



# ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ..

## -జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.




# గత సినిమాలు మైమరించేలా

## -త్రివిక్రమ్, అల్లుఅర్జున్ సినిమా : నాగఅశ్విన్

వివాదాల సంగతెలావున్నా.. కెరీర్ పరంగా మాత్రం గుర్తుండిపోయే విజయాన్ని అందుకున్నారు అల్లు అర్జున్. ఆయన సృష్టించబోయే రికార్డే ప్రస్తుత మూవీ మేకర్లందరి టార్గెట్ అయ్యేలా ఉంది. ఏదేమైనా 'పుష్ప 2'తో దేశం మొత్తం తనవైపు చూసేలా చేశారు బన్నీ. ఆయన చేయబోయే సినిమాపై కూడా అంచనాలు ఇప్పుడు భారీ స్థాయిలో ఉంటాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో తన తాజా ప్రాజెక్ట్‌ని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు బన్నీ. కాగా, ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? రిలీజ్ ఎప్పుడు? ఇవి ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నలు. వీటికి ఆ చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవలే సమాధానమిచ్చారు. త్వరలోనే బన్నీ, త్రివిక్రమ్ కూర్చుని పాత్ర గెటప్, సినిమా సెటప్ విషయాలు చర్చిస్తారు. 2025 మధ్యలో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేస్తాం. 2026 చివర్లో రిలీజ్ చేస్తాం. మారిన బన్నీ ఇమేజ్ దృష్ట్యా.. పానిండియా స్థాయిలో సినిమా ఉంటుంది. బన్నీ, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన గత చిత్రాలను మరిపించేలా అద్భుతమైన కథతో ఈ సినిమాను నిర్మించనున్నాం' అని తెలిపారు.

# 2025 లక్కీ ఇయర్

## : నిధి అగర్వాల్



వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com